మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 13 జనవరి 2025 పేజీలు 8



# పాలమూరును మరో కోనసీమగా తీర్చిదిద్దుతాం



- పాలమూరు జిల్లాను శశశ్యామలం చేసి అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నాం
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తాం
- మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభంతో పాటు 5 విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపనలను కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**బిజినపల్లి మేజర్‌న్యూస్:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పాలమూరును సస్యశ్యామలం చేసి మరో కోనసీమగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తో కలిసి ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించి సుమారు రూ.89.41 కోట్ల నిధులతో మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభంతోపాటు, 5 విద్యుత్ ఉప కేంద్రాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేశారు. తిమ్మాజీపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రూ. 3.45 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం బిజినపల్లి మండలంలోని శాయంపల్లి గ్రామం వద్ద బిజినపల్లి మండలంలోని 18 గిరిజన తండాలు, 5 గ్రామాల్లోని 7,310 ఎకరాల ఆయకట్టుకు సాగునీటితో పాటు ఆయా గ్రామాలకు తాగునీరు అందించేందుకు 76 కోట్ల 26 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో 2.32 కోట్ల వ్యయంతో నిర్మించింది 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను ఉప విద్యుత్ కేంద్రాన్ని శంకుస్థాపన పనులను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తాం, చేసేదే చెబుతాం, మనసుపెట్టి పనిచేసి రానున్న ఐదు సంవత్సరాలలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటామని, తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని అదేవిధంగా మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తామని తెలియజేశారు. ఇందుకు యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లల్లో ఉత్పత్తిని దుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. నాగర్ జిల్లాలో నేడు 5 విద్యుత్ ఉప కేంద్రాలను శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. రూ. 38వేల కోట్లతో మొదలుపెట్టిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో

మిగతా 2లో

## పథకాల అమలుకు అధికారులు సన్నద్ధం కావాలి

### - నిబంధనల ప్రకారమే లబ్దిదారుల ఎంపిక - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాల ముఖ్య ఉద్దేశాలు, విధి విధానాలు క్షేత్ర స్థాయి పరిశీలన, గ్రామ సభలు నిర్వహణ, లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై అధికారులతో కలిసి ఈనెల 10న హైదరాబాద్‌లోని సచివాల యంలో పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశంలో నిర్దేశించిన

మిగతా 2లో

## మాజీ ఎంపీ డా.మంద జగన్నాథ్ అనారోగ్యంతో మృతి



**అలంపూర్ మేజర్ న్యూస్:** సంచలనాలకు, సంస్కరణలకు, సేవతత్వానికి పెట్టింది పేరు డా.మంద జగన్నాథం నడిగడ్డ ప్రాంతంలో పుట్టిన డా.మంద జగన్నాథ్ , వృత్తి పరంగా వైద్య వృత్తిని ఎన్నుకొని పేదలకు వైద్య సేవలు అందించి. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీతో రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రజాసేవలోకి అడుగుపెట్టారు. ఆ తరువాత వరుసగా 4 సార్లు ఎంపీగా గెలిచి ప్రజలకు అందంగా నిలబడ్డాడు. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రం అణిచివేతకు.. వివక్షకు గురై అభివృద్ధి నోచుకోవడం లేదు అని తెలుసుకొని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కోసం.. తన ఎంపీ పదవికి రాజీనామా చేసి తెలంగాణా ఉద్యమానికి ఊపిరి పోసి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన,రాష్ట్ర సాధకుడు అని పేరు తెచ్చుకున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుండి 4 సార్లు గెలిచి తన పదవీ కాలంలో ఎన్నో అభివృద్ధి పనులకు స్వీకారం చుట్టారు. పలు నేషనల్ హైవేస్ మరియు రైల్వే ట్రాక్స్ ని వేయించిన ఘనత డా.మంద జగన్నాథం డా. మంద జగన్నాథ్ సమర్ధత గల నాయకులు పార్లమెంట్‌లో పదవికి వన్నె తేచ్చిన వ్యక్తి. అవసరమైన ప్రతిసారి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బహుజనవాదాన్ని భుజాన ఎత్తుకొని జాతి పక్షాన నిలబడుతూ.. జాతి పెద్దన్న గా పేరుగాంచారు. మంద జగన్నాథం జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి మండలం, కొండేరు గ్రామంలో మే నెలలో 22 వ తేదీ 1951 సంవత్సరంలో జన్మించారు. ఎంఎస్ పూర్తి చేసి మొదటిసారి తెలుగు దేశం పార్టీ నుండి 1996 పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 48.68% ఓట్లతో గెలిచాడు. రెండవసారి కూడా 1999 పార్లమెంట్ ఎన్నికలలో

మిగతా 2లో

## క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**పెద్దమందడి మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి క్రీడలే లక్ష్యంగా గ్రామీణ విద్యార్థులు. యువత. క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి యువతకు పిలుపునిచ్చారు. క్రీడలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు అవుతాయని విద్యార్థులు చదువుతో పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొం దించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు ఆదివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లిగ్రామంలో నిర్వహిం చిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని గతంలో ఎన్నడూ లేని విధంగా యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలను చేపడుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా, వైద్యం, వ్యవసాయం, నీటిపారుదల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి త్వరితగతిన నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలను అందించేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాలలోని పెద్దలు సహకరించి ఏకగ్రీవ గ్రామాలను ఎన్నుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ మన్యపు రెడ్డి, రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసిలు సోలిపురం రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, వెంకటస్వామి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, జయంతి అందరూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ టౌన్ పార్టీ అధ్యక్షులతో ప్రత్యేకంగా సమావేశాన్ని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నిర్వహించారు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల విజయ దుందుభి మోగించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సమావేశంలో నాయకులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, రాజప్ప గౌడ, ఆనంద్ గౌడ్, గణేష్ కుమార్, చెన్నయ్య సాగర్, విఘ్నేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్, ఆనంద్, రహమతుల్లా, నల్గొండ శీను, రవికుమార్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్** : వనపర్తి పట్టణం 27వ వార్డు రామాలయం ఎదుట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిడి రవి యాదవ్ ఆధ్వర్యం లో ఆదివారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగింది. వివిధ కాలనీలకు చెందిన మహిళలు. యువతులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడంజరిగింది. ఈపోటీలో పాల్గొన ప్రతిఒకరికి ప్రోత్సాహత బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మల్ల రాములు, కౌన్సిలర్ రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్, రఘు, అరుణ్, వినోద్, భాను, రమేష్ ,వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దివాకర్ యాదవ్, రోహిత్, నర్సింహ, నవీన్ తదితరులు పాల్గొని బహుమతులు ఇవ్వటం జరిగింది.

## పథకాల అమలుకు అధికారులు సన్నద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో ప్రభుత్వ నిబంధనల ననుసరించి ఎంపిక చేసిన అర్హులైన ముసాయిదా జాబితా ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ,వార్డ్ సభలలో చదివి వినిపించి అర్హుల జాబితా తయారు చేయాలని ,గ్రామ సభలలో అభ్యంతరాలు ఉంటే స్వీకరించి 10 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ నెల 21 నుండి 25 వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు.

**రైతుభరోసా ..** రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.12 వేలు పెంచబడిందని, రెండు విడతలుగా 6000 రూ.లు చొప్పున డి.బి.టి పద్ధతిలో సాయం అందించటం జరుగుతుందని తెలిపారు. భూభారతి (ధరణి) పోర్టల్లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందుతుందన్నారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ..** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా (ఒక్కో విడత రూపాయల 6000 చొప్పున) సంవత్సరానికి 12 వేలు ఇవ్వడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకున్న భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలై ఉండి, ఉపాధి హామీ పథకం కింద 2023 -2024 సంవత్సరానికి కనీసం 20 రోజులైనా పనిచేసిన వారు ఈ పథకానికి అర్హులని ఆమె తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి కూలీల జాబ్ కార్డు దారుల జాబితా ఆధార్ సీడింగ్ జరుగుతుందని అన్నారు.

**కొత్త రేషన్ కార్డులు..** కుల గణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా క్షేత్రస్థాయి పరిశీలనకు మండల స్థాయిలో ఎంపీడీవోలు పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు ప్రక్రియకు బాధ్యులని, ఆ తర్వాత జిల్లాస్థాయిలో కలెక్టర్ (రెవెన్యూ అదనపు కలెక్టర్), జిల్లా సివిల్ సప్లై అధికారి పర్యవేక్షకులుగా ఉంటారని తెలిపారు. రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు కూడా చేయబడతాయన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లు..** ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, ఇంటి నిర్మాణ స్థలం కలిగి ఉన్నవారు, అద్దె నివాసంలో ఉండేవారు అర్హులని, ఆర్‌సిసి, ఇటుక గోడలు లేకుండా రేకుల షెడ్డు, గుడిసెలు ఉన్నవారికి, యువ వితంతువులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు, వికలాంగులకు ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన ప్రజాపాలన దరఖాస్తులలో సొంత స్థలాలు లేని వాళ్ళకు కూడా ఇండ్లు కేటాయించబడ తాయని అన్నారు. ఈ నాలుగు పథకాల అమలుకు సంబంధించి ఈనెల 16న జిల్లా ఇన్చార్జి మంత్రి,జిల్లా మంత్రి, ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన ఎం.పి.లు ఎం.ఎల్.సి.లు, ఎం.ఎల్.ఏ.లతో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,ఆర్డీవో నవీన్, జెడ్పి సీఈవో వెంకట రెడ్డి, డిఆర్డిఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# దాడులకు భయపడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ కాదు

### - ముఖ్యమంత్రి ఆదేశాలతోనే భువనగిరి బీఆర్ఎస్ ఆఫీస్‌పై యన్.యస్.యు.ఐ కార్యకర్తల దాడి

### - బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు గవినోళ్ళ నరసింహారెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దాడులకు భయపడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ కాదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు గవినోళ్ళ నర్సింహారెడ్డి మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలతోనే కాంగ్రెస్ నేతలు ఈ భౌతిక దాడులకు తెగబడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలపై బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేకనే ఇలాంటి దిగజారుడు చర్యలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? అని ప్రశ్నించారు. పదేండ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం, నేడు అరాచకాలకు చిరునామాగా మారిందని, దాడులు, తమ పాలన అని కాంగ్రెస్ మరోసారి నిరూపించుకుందని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జుట్ల సాగర్, శివా రెడ్డి, పట్టణ యువ నాయకులు, సాదిక్, కత్రెపల్లి కురుమూర్తి, పసుపుల భాస్కర్, చిన్నపొర్ల నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## గోపన్ పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి. కవిత





**దేవరకద్ర మేజర్ న్యూస్** : దేవరకద్ర మండలం పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో ఆదివారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేక నందా జయంతి సందర్భంగా హైదరాబాద్ ఆవాస హాస్పిటల్ బృందం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి. కవిత.ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ఆమె.సురేందర్ రెడ్డి.గారిని అభినందించారు. గోపన్ పల్లి గ్రామనికి చెందిన క్రీస్తుశేషులు సందయ్య నారాయణరెడ్డి రుక్నమ్మ. జ్ఞాపకార్థమై మెడికల్ క్యాంపును కాంగ్రెస్ సీనియర్ నాయకులు యస్. సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉచిత మెడికల్ క్యాంపులో రోగులను పరీక్షించి టానికులు , ట్యాబ్లెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.. అంతకుముందు గ్రామంలోని ఉన్నటువంటి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి , దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు అంజలి రెడ్డి, కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ఫారుక్, కొండ గోవర్ధన్ రెడ్డి , ఆది హనుమంత్ రెడ్డి , కోట్ల జ్ఞానేశ్వర్ రెడ్డి , మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ , గ్రామ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి రాంబాబు, అనంత విజయభాస్కర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం సూర్య పేపర్ దినపత్రిక క్యాలెండర్. ఆవిష్కరణ చేశారు..

## మాజీ ఎంపీ డా.మంద జగన్నాథ్ అనారోగ్యంతో మృతి

(మొదటిపేజీ తరువాయి)

నాగర్ కర్నూల్ తెలుగు దేశం పార్టీ తరపున 53.11% ఓట్లతో గెలిచాడు. మూడవసారి 2004 పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ తరపున 45.89% ఓట్లతో గెలిచాడు. 2009 మరోసారి పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ కు కాంగ్రెస్ పార్టీ తరపున 41.23% ఓట్లతో గెలిచి మరోసారి ప్రజా నాయకుడిగా తన సత్తా చూయించుకున్నారు. ఆ తరువాత, దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రం అణిచివేతకు,వివక్షకు గురై అభివృద్ధి నోచుకోవడం లేదు అని తెలుసుకొని. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కోసం, తన ఎంపీ పదవికి రాజీనామా చేసి తెలంగాణా ఉద్యమానికి ఊపిరి పోసి.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన,రాష్ట్ర సాధకుడు డా?? మంద జగన్నాథ్ 2014 నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి టిఆర్ఎస్ కార్ గుర్తు పోలికలు ఉన్న గుర్తుతో సల్ప ఓట్లతో ఓడిపోయారు. ఆ తరువాత టిఆర్ఎస్ పార్టీలో పెద్దగా కేసీఆర్ గారికి అత్యంత ముఖ్యుడిగా కొనసాగుతూ రెండు సార్లు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక అధికారి ప్రతినిధిగా కేబినేట్ హోదాలో కొనసాగారు.

## పాలమూరును మరో కోనసీమగా తీర్చిదిద్దుతాం

(మొదటిపేజీ తరువాయి)





పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు నీళ్లు పాటిస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ఉమామహే శ్వర, చిన్న కేశవ ఎత్తిపోతల ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు ఇవ్వదని దుష్ప్రచారం చేసిన రాజకీయ నాయకుల చెంపలు చెల్లుమనే విధంగా రైతు భరోసా పెట్టుబడి పదివేల నుంచి 12 వేలకు పెంచుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇవ్వబోతున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,వేల రూపాయలు ఇస్తామని, ఈనెల 26 నుంచి ప్రక్రియ మొదలు కాబోతుందని ఆయన తెలిపారు. రైతులకు ఇస్తున్న ఉచిత కరెంటు సబ్సిడీ డబ్బులను రైతుల తరపున ప్రభుత్వం ఏడాదికి రూ 12 వేల కోట్లు విద్యుత్తు శాఖకు చెల్లిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మాణం చేయబోతున్నమని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలని వడ్డీ లేని రుణాలు ఏడాదికి 20వేల కోట్లు, ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు ఇస్తామని,వడ్డీ లేని రుణాలతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి. ఆర్థికంగా నిలదొక్కుకోవాలి. 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారు. సీఎల్పీ నేతగా పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ గ్రామానికి వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చాను. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్తు అనేది అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతంగానికి విద్యుత్ అవసరాలను తీర్చిదిద్దేందుకు ఏర్పాటుచేసిన నూతన విద్యుత్ ఉప కేంద్రాలను వెంటనే పూర్తి చేసి రైతాంగానికి అందుబాటులో తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వానికి రైతాంగానికి మంచి పేరు తీసుకురచ్చేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు. మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ కు ఒక పెద్ద చరిత్ర ఉందని, గత ప్రభుత్వంలో గిరిజన రైతులను హింస చేసిన ఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. అలాంటి ప్రాజెక్టును ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేయడం అందుకు కావలసిన నిధులు మంజూరు చేయడం 11 నెలలోనే పూర్తి చేయడం చాలా సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల నివారణకు నిధులను మంజూరు చేశారని, విద్యుత్ ఉప కేంద్రాలకు శంఖుస్థాపనలు చేసినందున ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. లట్టుపల్లి గ్రామానికి చెందిన గిరిజన యువతికి ఎంబిబిఎస్ చదవడానికి 40 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని డిప్యూటీ సీఎంతో అందజేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగరాలి

### - జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగరాలని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆదివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ లను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో విఫలమయ్యారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకత తో ఉన్నారన్నారు, అసమర్ధత కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఎండగట్టాలని ఆచారి పిలుపునిచ్చారు, పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని సూచించారు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, కిరణ్ రెడ్డి, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తున్న ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన జక్కుల లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు దారమోని గణేష్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చాటబల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన అనుచరుల ద్వారా మూడు వేల రూపాయల నగదు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు, నియోజవర్గంలోని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఆర్థిక సాయం అందజేస్తూ ఆదుకుంటున్నారని గణేష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉప్ప సర్పంచ్ శ్రీను, మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్ ,జక్కుల కొండమ్మ, జక్కుల చిట్టెమ్మ, ముచ్చింతల సాయిలు, ముచ్చింతల వెంకటయ్య, గోరేటి రామస్వామి, జక్కుల ఉషేన్, అంజయ్య తదితరులు ఉన్నారు.

## సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసి చెంచు గిరిజనులకు దుప్పట్ల పంపిణీ



**పదర, మేజర్‌న్యూస్,** పదర మండల కేంద్రంలో ఆదివారం నాడు డిసిసి అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు సి బి ఎం ట్రస్టు ఆధ్వర్యంలో పదర మండల కేంద్రంలో పరిధిలోని చెంచు పంటలలో 40 మంది ఆదివాసి చెంచు గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు, అకాల వర్షాల కారణంగా చలి తీవ్రత పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతుండగా ముఖ్యంగా ఆదివాసి చెంచు చలి తీవ్రతకు ఎంతో ఇబ్బంది పడుతుండగా ఈ విషయాన్ని సి బి ఎం ట్రస్టు చైర్పర్సన్ డా. సి అనురాధ దృష్టికి తీసుకురాగా స్పందించి 40 దుప్పట్లను అందచేయడంతో కాంగ్రెస్ నాయకులు ఆదివాసి చెంచు గిరిజనులకు దుప్పటను పంపించేశారు, ఈ సందర్భంగా సిబిఎం ట్రస్టు చైర్ పర్సన్ డాక్టర్ సి అనురాధకు కృతజ్ఞతలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో ఆవు మృతి

**గండీడ్ మేజర్ న్యూస్:** కరెంటు షాక్ తో అవు మృతి చెందిన ఘటన ఆదివారం సల్కర్ పేట్ గ్రామంలో జరిగింది.రైతు నవీన్ కుమార్ రెడ్డికి చెందిన ఆవు మేసుకుంటూ ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్ళగా కరెంటు షాక్ కొట్టి ఆవు చనిపోయింది అని రైతు తెలిపారు.ఆవు విలువ 70 వేలు ఉంటుందని తనకు ప్రభుత్వం ఆర్థిక సహాయము అందజేయాలని రైతు నవీన్ కుమార్ రెడ్డి కోరారు.

# ప్రతిరోజు వాకింగ్ చేయడం అలవాటుగా చేసుకోవాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ - వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకింగ్ పోటీలు

### - విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం, వాకింగ్, యోగ చేయడం అలవాటుగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట స్టేడియం నందు మార్నింగ్ వాక్‌లో భాగంగా వాకింగ్ (నడక) పోటీలను ఏర్పాటు చేశారు. వయస్సుల వారీగా నాలుగు కేటగిరులుగా విభజించి వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. 40-50 ఏళ్ల వయస్సు మధ్య వారికి పోటీ నిర్వహించగా ప్రథమ బహుమతి ఎల్. చందునాయక్, ద్వితీయ బహుమతి భాస్కర్, తృతీయ బహుమతి నాగ గెలుపొందారు. 30- 40 ఏళ్ల మధ్య వయస్సు గలవారిలో ప్రథమ బహుమతి నారాయణ, ద్వితీయ బహుమతి హన్మ, తృతీయ బహుమతి స్వామి గెలుపొందారు. 50-60 ఏళ్ల మధ్య వయస్సు గల వారిలో ప్రథమ బహుమతి నిరంజన్, ద్వితీయ బహుమతి స్వామినాథ్, తృతీయ బహుమతి బిచ్చనాయక్ లు గెలుపొందారు. పదిహేను సంవత్సరాల లోపు చిన్నారులకు రన్నింగ్ పోటీ నిర్వహించగా ప్రథమ బహుమతి వరుణ్ చౌహాన్, ద్వితీయ బహుమతి హర్షిత్, తృతీయ బహుమతి రేవంత్ రాథోడ్ లు గెలుపొందారు. గెలుపొందిన వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ క్యాంపు కార్యాలయం నందు శాలువతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కాసేపు వాకింగ్ చేయడం వల్ల ఎముకలు గట్టి పడడం, కండర శక్తి పెరగడం, గుండెకు రక్త ప్రసరణ బాగా జరుగుతుందన్నారు. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరానికి చెమట పట్టేలా నడవటం వల్ల బాడీలోని వ్యర్థాలు బయటకు వెళ్లడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, మధుమేహం, పక్షవాతం, బీపీ లాంటి వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చునని అన్నారు. వాకర్స్ సభ్యులను మరింత ప్రోత్సహించడానికి ఈ నెల 24న టీ షర్ట్స్ అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భగీరనాథ్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి నాగేశ్వర్ రావు, గౌరవాధ్యక్షుడు చందునాయక్, గౌరవ సలహాదారులు నర్సోజి, ఎంపీడీవో రాఘవులు, బషీర్, ఖదీర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న పిఠాధిపతి ఉమేష్ నాదు గురుజి



**అలంపూర్ మేజర్‌న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి అమ్మవారిని దక్షిణ కాశిగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శనానికి విచ్చేసిన ఉజ్జయిని పీఠాధిపతి ఉమేష్ నాథ్ గురూజీ యం.పి.రాజ్యసభ సభ్యులు వాల్మీకిధామ్ ఫీఠాధీశ్వర్ ఉజ్జయిని మరియు పీర్ రామ్ నాథ్ మహరాజ్‌జీ భారత గుహ పీఠాదీశ్వర్ ఉజ్జయిని కి, ఘనంగా స్వాగతం పలికిన వాల్మీకి నాయకులు, ప్రజలు గురూజీకి స్వాగతం పలికి ఆయనకు ఆలయ మర్యాదలతో పూజా కార్యక్రమాలు జరిపించారు. తదనంతరం వాల్మీకుల యొక్క స్థితిగతులు చిరకాల వాంఛ అయిన ఎస్టీ రిజర్వేషన్ గూర్చి ఆయనకు సవివరంగా వివరించారు పార్లమెంట్లో బిజెపి ప్రభుత్వంతో మాట్లాడి ఎస్టీ రిజర్వేషన్ కోసం సహకారాలు అందించాలని రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట సమితి అధ్యక్షుడు మద్దిలేటి మరియు నాయకులు ,ఉమేష్ నాథ్ గురూజీ కి వినతి పత్రం అందించారు .గురూజీ వాల్మీకి సమస్యలను సవివరంగా విని నేను దేశం లో ఉన్న అన్ని రాష్టాలలో పర్యటిస్తూ వాల్మీకుల సమస్యలు తెలుసుకొని పరిష్కార మార్గాలను చూపుతూ వస్తున్నామన్నారు. అందులో భాగంగా మీ తెలుగు రాష్ట్రాలకు కూడా రావడం తెలంగాణ, ఆంద్రప్రదేశ్, వాల్మీకుల ఎస్.టి.రిజర్వేషన్ అంశం విన్నాను గత సంవత్సరం మరియు పార్లమెంటు శీతాకాల సమావేశాలలో దీనికి సంబందించి గిరిజన మరియు హెూం మంత్రి దృష్టికి తీసుకువెళ్ళాను అని తెలిపారు .కావున మీ సమస్యకు పరిష్కారం అయ్యేందుకు త్వరలోనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ని,ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ ని, కూడా కలిసి తెలుగు రాష్ట్రాల ఎస్.టి.అంశాన్ని మరోసారి చర్చించి త్వరలో పరిష్కారం అయ్యేలాగా చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది .ముందుగా వాల్మీకులు అందరూ ఐక్యంగా ఉండి ఉన్నతంగా ఆర్థికంగాఎదిగి మంచిగా చదువుకొని జీవితంలో ఎదగాలని గురూజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మద్దిలేటి ,డి నారాయణ,బి.వెంకటరమణ,భరత్ ప్రసాద్ ,జోగులాంబ దేవాలయ మాజీ చైర్మన్ చిన్న కృష్ణయ్య, ధర్మకర్త జగన్ మోహన్ నాయుడు ,మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య ,పైపాడు శ్రీనివాసులు,నారాయణ,రమణ,అలంపూర్ శేషాన్న నాయుడు,గిరిబాబు,రామనాయుడు ,మధు నాయుడు ధర్మారం నారాయణ పైపాడు వెంకటేశ్వర్లు, రామకృష్ణ ,హుస్సేన్ ,శివ ఇడిగోనిపల్లె భీమవరం అదాకర్ నాయుడు,బుక్కాపురం అంజి, శేఖర్,ఆంజనేయులు ,నాగరాజు,కోదండపురం వెంకటరముడు, నాగేష్,లక్ష్మన్న, బైరంపల్లివెంకటేశ్వర్లు,అల్లంపూర్ శేషన్న నాయుడు,కోనేరు నర్సింహులు, గుంద్దిమల్ల రమేష్ నాయుడు,బొంకూర్ రాగస్వామి, ఉత్కూరు బలేశ్వర్ నాయుడు,తాలూకా లోనే వాల్మీకి కుల పెద్దలు పాల్గొన్నారు గద్వాల్ తాలూకా నుండి శివారెడ్డి, వైడింగ్ రాములు,సాలప్ప,దేవదాసు,సద్దల రాముడు,మహేష్ ఇంకా కులపెద్దలు, పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలి:గంధం గట్టయ్య మాదిగ



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వనపర్తి మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో గంధం గట్టయ్య మాదిగ మాట్లాడుతూ....ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాలని వర్గీకరణ సాధనకై వనపర్తి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఏకమై ఎస్సి రిజర్వేషన్లను సాధించే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ గారి పిలుపులో భాగమై ఫిబ్రవరి 7న గ్రామాలలో ఉన్న మాదిగలు ఇండ్లకు తాళం పెట్టీ కుటుంబ సభ్యులతో పాటుగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు సభకు పెద్ద ఎత్తున బయలుదేరెందుకు సిద్ధం కావాలని పిలుపనిచ్చారు గత ఏడాది ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా కమిషన్లు కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఏడాది కాలంలో యాభై వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగలకు ఉప కులాలకు తీరని అన్యాయం చేశారని అందులో భాగంగానే ఫిబ్రవరి 7 ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు డెడ్లైన్ గా ప్రకటించి వెయ్యి గొంతులు లక్ష డప్పులు ప్రదర్శనతో మాదిగల యొక్క సత్తా ప్రభుత్వానికి చూపడం కోసం గ్రామాలు కదులుతున్నాయని సమాజంలో ఉన్న అన్ని వర్గాలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీలు కవులు కళాకారులు మేధావులు అన్ని వర్గాల సంఘాల నాయకులు పూర్తి మద్దతు ప్రకటించి వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం కోసం మందకృష్ణ మాదిగ గారితో కలిసి ప్రయాణిస్తున్నారని ఇప్పటికైనా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసి మాదిగల యొక్క మనస్సు గెలుచుకోవాలని లేనిపక్షంలో మాదిగలు ప్రభుత్వానికి చావు డప్పు మోగిస్తారని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కర్ణకార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మంద రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ గజ్జల గోవర్ధన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద పరశురాం మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము బాలయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ చిమనగుంటపల్లి గ్రామ గౌరవధ్యక్షులు కృష్ణ మాదిగ రాజు మాదిగ మధు మాదిగ తిరుపతి మాదిగ గౌరగాళ్ల రమేష్ మాదిగ మంద విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మెంటేపల్లి గ్రామ అధ్యక్షులు చిన్న పాగ శివకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ పెద్దగుడెం గ్రామ అధ్యక్షుడు గుద్దేటి బాలస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ రాజనగరం అధ్యక్షుడు మంద యాదగిరి మాదిగ భరత్ మాదిగ గౌరగళ్ల రమేష్ మాదిగ మంద రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ కదుకుంట్ల గ్రామ అధ్యక్షుడు గోవిందు మాదిగ పెద్ధగూడెం గ్రామ ఎమ్మార్పీఎస్ కోశాదికారి చిట్యాల తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ సభ్యులు చిట్యాల గ్రామం కురుమయ్య మాదిగ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
సోమవారం
13 జనవరి 2025

## విద్యానగర్ కాలనీలో ముగ్గుల పోటీలు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని విద్యానగర్ కాలనీ సిపిఎం పార్టీ కార్యాలయ ప్రధాన రహదారిపై ఆదివారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఏ ఐ డి డబ్ల్యు ఏ) ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు రంగు రంగులతో ముగ్గులు వేసి అందరిని అబ్బురపరిచారు, ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళా విజేతలకు ఐద్వా మహిళా సంఘం నాయకురాలు గున్నమ్మ, జయమ్మ, భాగ్యలక్ష్మి, చంద్రకళ, పద్మ, విద్యానగర్ కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, నాయకులు కిషోర్ రెడ్డి, సిఐటియు, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, రైతు సంఘం, వివిధ ప్రజాసంఘాల నాయకులు బి, ఆంజనేయులు, పి పరశు రాములు, జమాలుద్దీన్, ఏపీ మల్లయ్య, బాలరాజ్, వెంకటేశ్వర్లు వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైన డిజె క్రాంతి మాస్టర్




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన డిజె క్రాంతి మాస్టర్ జాతీయ పురస్కారానికి ఎంపిక అయ్యాడు. తెలుగు వెలుగు సాహితీ వేదిక శ్రీ విరాట్ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో లిస్వామి వివేకానంద జయంతి సందర్భంగా సాంస్కృతిక ఉత్సవాలు 2025 పురస్కరించుకొని తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారాన్నికి డిజె క్రాంతిని ఎంపిక చేసినట్లులితెలుగు వెలుగు సాహితీవేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ ఆఫ్ జాతీయ చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజకుమార్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. జానపద నృత్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను కోలాటకళా రంగంలో విశేష కృషి చేసినందుకు రాష్ట్ర స్థాయిలో కోలాటం బృందాలను ఏర్పాటు చేసి ఎన్నో ప్రదర్శనలు ఇవ్వడం చేత జాతీయపురస్కారానికి ఎంపిక చేసినట్లు ప్రకటించారు. తేదీ 11 జనవరి 2025 శనివారం రోజున ఉదయం 10 గంటలకు త్యాగరాయ గణ సభ కళా వెంకట దీక్షలు కళావేదికలో జరిగే తెలుగు వెలుగు మహానంది మయూరి జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేయించడం జరుగుతుందని తెలిపారు.

## వాలీబాల్ క్రీడా పోటీలు ప్రారంభం



**చారకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లిలో గాంధీజీ యువజన సంఘం మరియు వాలీబాల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చారకొండ ఎస్సై శంషోద్దీన్ ముఖ్యతిదిగా హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో గాంధీజీ యువజన సంఘం అధ్యక్షుడు నాయిని పరంజ్యోతి మాజీ ఉపసర్పంచ్ కలమందల జగపతి, నిర్వాహకులు ఇర్ఫాన్, వెంకటేష్, నరేష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆకట్టుకుంటున్న జాతీయస్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీలు





**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో మూడవ రోజు అట్టా సంగ కొనసాగుతున్న 68వ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ బాలబాలికల ఛాంపియన్షిప్ పోటీలు మహబూబ్ నగర్ జిల్లా వాసులను అధికారులను క్రీడాకారులు ఉన్నత స్థాయి క్రీడా ప్రదర్శనతో స్థానికు లకు ఆకట్టుకుంటున్నారు. ఆదివారం జరిగిన పోటీలలో వివిధ రాష్ట్రాల క్రీడాకారులు గెలుపు కొరకు అట్టహాసంగా క్రీడా ప్రదర్శన ప్రదర్శించారు. నేటి నుండి నాకౌట్ పద్ధతిలో క్రీడలు జరగనున్నాయి. ఓటమికి పాల్పడిన జట్లు వేనికి తిరగాల్సి ఉంటుంది. వివిధ రాష్ట్రాల జట్ల శిక్షకులు తన జట్లను విజయం సాధించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు. క్రీడాకారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మహబూబ్ నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శారదాబాయి, మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు రజినీకాంత్ రెడ్డి, మహమ్మద్ జయావుద్దీన్ లు క్రీడాకారులను ప్రార్థించుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద ఎత్తున జాతీయ పోటీలు నిర్వహించడానికి వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు వ్యాయామ ఉపాధ్యాయులు యొక్క పాత్రతో విజయవంతంగా ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

***హ్యాండ్ బాల్ క్రీడాకు ఆదరణ పెరుగుతోంది : అంతర్ జాతీయ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు బి. బాల్ రాజ్***

దేశవ్యాప్తంగా చక్కటి ఆదరణ పొందుతోంది. ఆధునిక హ్యాండ్ బాల్ పేరు పొందిన ఈ క్రీడాంశంలో జిల్లా నుండి క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో సత్తాచాటుతున్నారు. జిల్లా నుంచి క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికకావడం అభినందనీయం. జిల్లాలో ఈ క్రీడపై అవగాహన కల్పించేందుకు పలు టోర్నమెంట్లు. అవగాహన సదస్సులు, సెమినార్లు నిర్వహిస్తున్నాం. రానున్న రోజుల్లో ఈ క్రీడాకు భవిష్యత్తు ఉంటుంది.

***చాలా కష్టపడుతున్నారు... : ఫారూఖ్ ముకరం వ్యాయామ ఉపాధ్యాయుడు.***

నేటి కాలంలో చదువుతో పాటు ఆత్మరక్షణ విద్య కళలను అభ్యసించడం గొప్ప విషయం. తల్లిదండ్రులు ప్రత్యేక చొరవతో తమ చిన్నారులకు క్రీడలలో రాణిస్తున్నారు.. ఇదెంతో శుభపరిణామం కేవలం చదువే కాకుండా క్రీడల కోసం సమయం కేటాయించడం అభినందనీయం. క్రీడలతో శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటాం. ఒక వైపు చదువుకుంటూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించడం గొప్ప విషయం.

***క్షేత్రస్థాయిలో క్రీడాభివృద్ధి... – జిల్లా హ్యాండ్ బాల్ సంఘము ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్***

క్షేత్రస్థాయిలో క్రీడా కారులను గుర్తిం చొచ్చు. క్రీడల్లో పాల్గొనే వారి సంఖ్య పెరుగుతుంది. మూడు నెలకోసారి పోటీలను నిర్వ హించడం ద్వారా క్రీడాకారులు మెళకు వలను త్వరగా నేర్చుకుంటారు. క్షేత్రస్థా యిలో అందుబాటులో ఉండే. ఆట స్థలాల అభివృద్ధితో పాటు గ్రామస్థాయిలో క్రీడ లకు మళ్లీ ప్రోత్సాహం లభిస్తుంది.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ హరలింగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పుట్టోనిపల్లి తాండలో లంబాడ హక్కుల పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శి విస్లావత్ మంగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న,క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పోమాల్ హరలింగం ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ను చైర్మన్ బ్యాటింగ్ చేయగా,టీచర్ అంగూర్ నాయక్ బౌలింగ్ తో ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తండాలోని యువత కలిసికట్టుగా క్రీడా వినోదాలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని,యువత ఇతర వ్యాపకాలలో ఉండకుండా సమ సమాజానికి ఆదర్శంగా క్రీడా ఉత్సవాలను ప్రారంభించడం సంతోషదాయకమని,దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని,యువత భావితరాలకు ఆదర్శంగా ఉండాలన్నారు.క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు పుట్టోనిపల్లి తాండ ప్రజలందరికీ స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, గోవింద్, చందర్, రవి, దశరథ్, రంగ, సంతోష్, సుభ్య, చత్రు, వెంకటయ్య, సక్రియా, ప్రభాకర్, పుట్టోనిపల్లి తండా యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడి జయంతి దేశ ప్రజలందరి పండుగ : ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** యావత్తు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన గొప్ప మేధావి అయినా స్వామి వివేకానందుడు భారతదేశంలో జన్మించడం గొప్ప వరమని ఆయన జన్మదినం భారత దేశ ప్రజలందరికీ ఒక పండుగ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కొనియాడారు నేటి యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన చూపిన సన్మార్గంలో పయనిస్తే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి తీరుతుందని వివేకానందుడి ఆశయ సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని స్వామి వివేకనందుడు ఆశించిన ఆశయాలను యువత సాధించేందుకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే పేర్కొన్నారు స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని సూచించిన వివేకానందుడి ఆశయ సాధన కోసం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులందరూ పాటుపడాలని ఆయన సూచించారు ప్రపంచమే హర్షించదగ్గ మేధావి వివేకానందుడని ఆయన జయంతి మనందరికీ పండగ దినోత్సవమని ఎమ్మెల్యే పేర్కొన్నారు వివేకానంద జయంతి సందర్భంగా వనపర్తి మండలం చీమన గుంట పల్లి లో ఎమ్మెల్యే మెగా రెడ్డి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం పామిరెడ్డి పల్లి లోను ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానందుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్,టెలికం సభ్యులు శంకర్ ప్రసాద్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం, విభూది నారాయణ నక్క రాములు, సుమిత్ర యాదగిరి భువనేశ్వరి శ్యామ్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ జంపన్న భాష నాయక్ వినోద్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ బి కృష్ణ వనపర్తి పట్టణ ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి - బిజెపి రాష్ట్ర నాయకుడు రతాంగ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్వామి వివేకానందుని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి అని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు రతాంగ్ పాండు రెడ్డి అన్నారు.ఆ దివారం వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్క్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎబివిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్, బిజెపి, ఎబివిపి నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## రాష్ట్రస్థాయి కోకో పోటీలలో ఉమ్మడి పాలమూరు జట్టుకు ద్వితీయ స్థానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** వరంగల్ జిల్లా గీసుకొండ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కోకో పోటీలలో ఉమ్మడి పాలమూరు జట్టు కు ద్వితీయ స్థానం సాధించిందని ఉమ్మడి పాలమూరు జట్టు ప్రధాన కార్యదర్శి విలియమ్స్ నిర్వాహకులు రాజు, పురంచందు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు ఈనెల 8 నుండి 11 వరకు గీసుకొండ లో నిర్వహించిన కోకో పోటీలలో ఉమ్మడి పాలమూరు జట్టు రెండో స్థానం నుంచి తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు, మొదటి సారిగా నూతనంగా అందిస్తున్న అవార్డుల్లో రాణి రుద్రమదేవి అవార్డు ఉమ్మడి పాలమూరు జట్టుకు సంబంధించిన శ్రీలక్ష్మికి రావడం చాలా గర్వకారణ మన్నారు, ఈ సందర్భంగా విలియమ్స్ నిర్వాహకులు రాజు, పిఈటిలు పురంచందు, ప్రకాష్, బాలరాజ్, బాలస్వామి, కిరణ్, సీనియర్ క్రీడాకారులు పలువురు శ్రీలక్ష్మి ని అభినందించారు.

## శ్రీ గోదాదేవికి సారే సమర్పించిన సింగిరెడ్డి వాసంతి



**వనపర్తిటౌన్ మేజర్ న్యూస్:** ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి కట్నం కార్యక్రమం సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి శ్రీ గోదాదేవి అమ్మవారికి సారెను సమర్పించి అమ్మవారి అభిషేకం పుష్పార్చనలో పాల్గొన్న వారి వెంట స్థానిక కౌన్సిలర్ ఉంగుళం అలేఖ్య తిరుమల వికాస తరంగిణి సభ్యులు మహిళలు పూజా కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ వుంగుళం తిరుమల్ సీనియర్ నాయకులు వేణు రెడ్డి నీల స్వామి స్వామి కడెం శేఖర్ బిస్తి శ్రీను సునీల్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మండలంలోని ఆదివారం నాడు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత వారి ఆధ్వర్యంలో. సూర్య తెలుగు దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిజాని నిర్భయంగా రాసేది ప్రజల సమస్యలను వెలికి తీసేదే. సూర్య దినపత్రిక అని. జర్నలిస్టుల పాత్ర ఎంతో. ముఖ్యమైనదని. వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర కౌకుంట్ల మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మండలస్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలు

**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** 13-01-2025 సోమవారం సాయంత్రం 4 గంటలకు జోగులాంబ పుష్కర్ ఘాటు ప్రాంగణంలో ఆలంపూర్ మండల స్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని వివేకానంద యూత్ సొసైటీ తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మూడు బహుమతులను ముగ్గురికి అందజేయడం జరుగుతుందని వివేకానంద యూత్ సొసైటీ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతి 5000 ఒక చీర, రెండవ బహుమతి 3000 ఒక చీర, మూడో బహుమతి 1000 ఒక చీర, ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి 100 రూపాయలు విలువచేసి గిఫ్ట్ ఐటమ్స్ నియమాలుజి ఒక గంట మాత్రమే సమయం ఒక గడిలో ఇద్దరికే అనుమతి ముగ్గు ,రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి అని అన్నారు. ఆసక్తిగల మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. అని మహిళలకు సూచించారు.

## విద్యార్థులకు బాల్యం నుండే క్రీడలపై అవగాహన కల్పించాలి

### - రాష్ట్రస్థాయి చెస్ పోటీలు, ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి






**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** యువజన క్రీడోత్సవాల సందర్భంగా, చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణం లోని జూనియర్ కళాశాల మైదానంలో, ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన చెస్ రాష్ట్రస్థాయి పోటీలను, ఫుట్ బాల్ పోటీలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడల్లోనూ తర్ఫీదు ఇవ్వాలని క్రీడల వలన దేహదారుడెం సమకూరడంతో పాటు మానసికోలాసం లభిస్తోందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రతి నియోజకవర్గ మండల స్థాయిలలోనూ క్రీడా మైదానాలను అందుకు కావలసిన సామాగ్రిని పూర్తిస్థాయిలో అందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను ఆయన అభినందించారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్,, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్,విభూది నారాయణ నక్క రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

### - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి



**నారాయణపేట, మేజర్‌న్యూస్:** సూర్య దినపత్రిక నారాయణపేట జిల్లా నూతన సంవత్సర-2025 క్యాలెండర్ ను శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు పాత్రికేయ మీడియా మిత్రులకు ముందుగా నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దినపత్రిక తన వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు కొనసాగుతుందని, దానిని అలానే కొనసాగించాలని అన్నారు. సమాజంలోని లోపాలను ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన పనులను పత్రికలో వార్తలుగా రాస్తూ సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ మిగతా పత్రికలకు ఆదర్శంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం సూర్య దినపత్రిక తన వార్తల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పత్రిక ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, పత్రిక రిపోర్టర్ లు, నర్సింలు, మోహన్ రాజ్ , నరసింహులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కరాటే బెల్టు టెస్టులు




**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జక్లేర్ గ్రామంలో డ్రైగన్ షోటొ ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ పి.సి.సి ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ జక్లేర్ ప్రాంతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి కరాటే బెల్ టెస్ట్ ను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. చిన్నారు చేసినటువంటి కటాస్, కుమ్మటి, జూడో లను చూసి వారు ఆనందించారు. ఈ కరాటే నేర్చుకోవడం వల్ల సమాజంలో గౌరవం పెద్దలపట్ల మర్యాద క్రమశిక్షణ శారీరక దృఢత్వం తో పాటు చదువులో జ్ఞాపకశక్తి, చురుకుదనం ఉంటుందన్నారు. ఇంతటి పెద్ద సమాజాన్ని నిర్మించిన కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్, షేక్ అబ్దుల్ సలాం, చీఫ్ ఎగ్జామినర్ సి.అంబరీష్ లను వారు అభినందించారు. జక్లేర్ లో నిర్వహించిన బెల్ టెస్ట్ లో జక్లేర్ ప్రాంతా విద్యార్థులు పాల్గొని అన్నింటిలో కూడా విజయాల సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తయారు చేస్తున్నటువంటి కరాటే మాస్టర్ శేఖర్, వెంకటేశ్, అర్పుత్, మోసిన్, కరాటే మాస్టర్లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే వైస్ ప్రెసిడెంట్ అంజన్న ప్రసాద్, సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, ఎగ్జామినర్ అమ్రేష్, టోర్నమెంట్ ఇంచార్జ్ సలీం, కరాటే మాస్టర్లు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలి - ఎబివిపి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి పాలమూరు విభాగ్ ప్రముఖ్ కర్నే రామ్ చందర్ మాట్లాడుతూ వివేకానందుడు భారతీయకు నిలువెత్తు నిదర్శనం అన్ని ,ప్రపంచ దేశాలకు భారత ఖ్యాతినీ విస్తరింపచేసిన మహాభావుడు అన్నారు. భారతీయ విలువలను,సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన కర్మయోగి అన్ని ,వివేకానందుని ఆశయాలకు అనుగుణంగా మనం అందరం కూడా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని, అదేవిధంగా వివేకానంద స్ఫూర్తి యువతకు,విద్యార్థులకు ఆదర్శం అన్నారు. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి విదేశీ భావజాల శక్తులు పనిచేస్తున్నాయని, కులం పేరుతో,మతంపేరుతో, ప్రాంతాల పేరుతో విభజన రేఖలు గీయడానికి ప్రయత్నిస్తున్న శక్తులు కళాశాల క్యాంపస్ లను,యూనివర్సిటీలను వేదికగా చేసుకుంటున్నాయని వాటిని తరిమికొట్టే భాధ్యత ఈ దేశ పౌరులుగా మన మీద ఉండాలన్నారు. ఆర్థికంగా,శాస్త్ర సాంకేతిక రంగాల్లో, ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి వైపు మన దేశం దూసుకెళ్తున్న ఈ తరుణంలో యువత మంచి మానవనరులుగా తయారయ్యి దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలన్నారు. విశ్వ గురువుగా భారత్ ఆవిర్భవించాలన్న, వికాసిత్ భారత్ గా భారత్ ఆవిర్భవించాలన్న ముందుగా యువత ఈ దేశ పట్ల ప్రేమ,ధర్మం,భక్తి కలిగి ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు.మహనీయుల ఆశయాలను పునికి పుచ్చుకొని నిరంతరం దేశ సంరక్షణ కోసం మనందరం కూడా పనిచేయాలని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివసాగర్, నగర కార్యదర్శి బదిగే శివప్రసాద్, సాయి, శ్రావణి, శివరాం, అనుదీప్,మహేష్, కార్తీక్, ప్రదీప్,మనీ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రీడలు విజయవంతం



**పాలమూరు మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా కామ్రేడ్ బాలకృష్ణయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సిఐటియూ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన ఆటల పోటీలువిజయవంతంగా ముగిశాయి. ఆటల పోటీల్లో పాల్గొన్న బాల బాలికలకు ట్రస్టు ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ ఆర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ బాలబాలికల్లో క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని ప్రతిభా పాటవాలను వెలికితీయడానికి బాలకృష్ణయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఆటల పోటీల నిర్వహిస్తున్నామన్నారు. సుమారు 60 మంది వరకు క్రీడాకారులు యువతి యువకులు బాలబాలికలు క్రీ డల్లో పాల్గొన్నారు. పోటీల నిర్వహణలో కిల్లె గోపాల్ ,నల్లవెల్లి కురుమూర్తి, ఏ రాములు, వీరాంజనేయులు రామ్ దాస్, పద్మ సుశీల, ప్రశాంత్ చంద్రకాంత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
13 జనవరి 2025

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బికె రెడ్డి కాలనీ 22 వ వార్డులో 20 లక్షలతో నిర్మించిన నూతన సిసి రోడ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తుందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ రష్మిత ప్రశాంత్ , క్రిష్ణకాంత్ రెడ్డి, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యువతరం భావితరాలకు స్ఫూర్తి కావాలి
### - ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** వివేకనందుని ఆదర్శంగా తీసుకుని యువత అన్ని రంగాల్లో ముందుండాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నాయక్ పిలుపునిచ్చారు.మండల పరిధిలోని బట్టోనిపల్లిలో శ్రీ సేవాలాల్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను రాంబల్ నాయక్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ లంబాడి యువతలో ఎంతోమంది క్రీడల పట్ల నైపుణ్యం గల వారు ఉన్నారని వారి నైపుణ్యాన్ని వెలికి తీసి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని,లంబాడీలు గ్రామాలకు దూరంగా అడవులలో జీవనం సాగిస్తున్న క్రమంలో వారి చైతన్యం కోసం లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ తాండ తాండ తిరిగి వ్యవసాయము పట్ల,పశు పోషణ పట్ల,విద్య పట్ల లంబాడీలను చైతన్యపరిచిన ఆదర్శమూర్తి అని అన్నారు.ప్రభుత్వం లంబాడి యువతకు ప్రోత్సాహం ఇచ్చి క్రీడల పట్ల శ్రద్ధ చూపితే ఎంతోమంది ప్రతిభ గల యువత బయటికి వస్తారని అన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, నాయకులు లక్ష్మీ నరసింహ రాజు,వాసు యాదవ్, లింబియా నాయక్,భగన్ నాయక్, వెంకట్రావు,తారాసింగ్,భాషా నాయక్,లక్ష్మణ్ నాయక్,నిర్వాహకులు రవీందర్, నాను లాల్ నాయక్,పాండు నాయక్ భాస్కర్ నాయక్,రంగా నాయక్, బాబ్యానాయక్,మోతిలాల్ నాయక్,విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడులతో శబరికి బయలుదేరిన స్వాములు



**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రీ అయ్యప్ప స్వామి దీక్షలను పూర్తిచేసుకుని మాలాధారణ ధరించిన స్వాములు ఆదివారం అమరచింత మండల కేంద్రంలో ఇరుముడులతో శబరి యాత్రకు బయలుదేరారు. అమరచింత పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో గురు స్వామి మాకం నరసింహ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మాలాధారణ ధరించిన గురుస్వాములు కమలాకర్ గౌడ్, రవికాంత్ స్వాములకు గురు స్వామి మాకం నరసింహులు చేత ఇరుముడులను కట్టి పూజలను నిర్వహించారు. శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరి యాత్రకు మినీ బస్సులో స్వాములు బయలుదేరారు. శ్రీలన్ గౌడ్, అంజన్ గౌడ్, వాసు, రామన్ గౌడ్, కేశవులు గౌడ్, పురుషోత్తం గౌడ్ తదితరులు తరలి వెళ్లారు.

## నేటి నుండి పెద్దమందడిలో మండల స్థాయి “ పవన్ స్మారక” క్రికెట్ టోర్నమెంట్

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం నుండి పెద్దమందడి మండల కేంద్రంలో పవన్ స్మారక మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తన్వీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆసక్తిగల క్రీడాకారులు టోర్నమెంట్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు. గెలుపొందిన జట్లకు తన్వీర్ అహ్మద్ సహకారంతో నగదుతో పాటు, బహుమతులు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## బిజెపి పట్టణ నూతన అధ్యక్షునిగా శ్రీను గౌడ్ సన్మానించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ అచ్చంపేట పట్టణ నూతన అధ్యక్షులుగా నియమితులైన గండు శ్రీనివాస్ గౌడ్ ని ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ లు సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల నియామకంలో భాగంగా మండల నూతన అధ్యక్షులు %a% జిల్లా కౌన్సిల్ సభ్యుల నియామకం తేదీ 10 జనవరి 2025 నాడు జరిగిందని జిల్లా బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి %a% తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలో ముఖ్య బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో పట్టణ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, నా నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు %a% మాజీ ఎంపీ శ్రీ రాములుకి, బీజేపీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్కి హృదయ పూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పట్టణంలోని పార్టీ బలోపేతం చేసి పార్టీ గెలుపుకు నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీని పట్టణంలో మరింత విస్తరింపజేసి బీజేపీ జెండా ఎగిరెస్తామని తెలియజేశారు. అనంతరం జిల్లా కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన రాంచంద్రయ్య మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో నా వంతు పాత్ర పోసిస్తానని, నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరచి అచ్చంపేట పట్టణంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రాములు, బట్టి జగదీష్ గౌడ్, రంగినేని రవీందర్, తేజస్విని, మహేశ్వరి, పత్యా నాయక్, గోలి రీనయ్య, చందులాల్ చౌహాన్, శివ చంద్ర, అభినాయి, బయ్య రాజు, యాదయ్య, అంజి, వెంకటేష్, పోల శ్రీనివాస్, శీను తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండ మండలంను వెంటనే ఏర్పాటు చేయండి
### - 16,17,18 జనవరి 2025 జిల్లా కేంద్రంలో మూడు రోజుల ధర్నాను జయప్రదం చేయండి
### - బి.రాము సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి - బలరాం సిపిఎం జిల్లా నాయకులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలంలోని కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి. రాము, సిపిఎం జిల్లా నాయకులు బలరాం డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ ద్వారా ఒక ప్రకటనలో తెలియజేశారు. నారాయణపేట జిల్లా ఏర్పాటు సమయం నుండి కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతున్నప్పటికీ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదు. జిల్లాల, మండలాల పునర్విభజన కోసం ఏర్పాటుచేసిన కేశవరావు కమిటీకి కూడా మా వినతిని తెలియజేశాము. అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకత్వానికి వినతి పత్రాలు ఇచ్చాము. అందరూ మద్దతు తెలిపారు. కానీ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించింది. కక్షపూరితంగా వ్యవహరించింది. రాష్ట్రంలో చాలా చిన్న గ్రాములను అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కోటకొండ మండలాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మండల ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట బహిరంగ సభలో కోటకొండ, గార్లపాడు, కాన్ కుర్తి గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అధికారం వచ్చి సంవత్సరం పూర్తి అయిన మండలాల ఊసే ఎత్తడం లేదు. అన్ని అర్హతలు ఉన్న కోటకొండ, గార్లపాడు, కానుకుర్తి గ్రామాలను మండల కేంద్రాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో 16,17,18 జనవరి 2025 తేదీలలో మూడు రోజులపాటు ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దీనికి ప్రజలు ప్రజాస్వామికవాదులు, కోటకొండ మండలాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు పాల్గొనాలని పాల్గొని జయప్రదం చేయాలని మండలం వచ్చేవరకు నిరంతర పోరాటంలో భాగస్వాములు కావాలని కోరుతున్నామనారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్, జిల్లా నాయకులు యాదగిరి, వెంకట రాములు, హాజీ మల్లంగ్, పిరు మైనోద్దీన్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మ రక్షణ సమ సమాజ నిర్మాణమే సంఘ్ లక్ష్యం : బిఆర్ఎస్ఎస్ ప్రాంత సహా వ్యవస్థ ప్రముఖ గంట తిర్మల్ జీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమాజంలో సనాతన ధర్మ రక్షణ సమ సమాజ నిర్మాణమే ఆర్ ఎస్ ఎస్ లక్ష్యమని సంఘ్ ప్రాంతీయ సహ వ్యవస్థ ప్రముఖ్ గంట తీర్మల్ జీ అన్నారు.ఆదివారం నారాయణపేట మండలం జాజాపూర్ లో ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉప మండల వార్షికోత్సవ పతసంచల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న తిర్మాల్ జి మాట్లాడుతు హైందవ ధర్మం అనాదిగా ఆతు పొట్లు ఎదుర్కొంటూ అతీత శక్తి గా నిలుస్తున్నది అన్నారు.ఈకాలంలో కొన్ని స్వార్ధ శక్తుల వల్ల సనాతన ధర్మం పై విపరీత దాడులు జరుగుతున్నాయని అన్నారు.సనాతన ధర్మం లేకుంటే మనిషి మనుగడ కే ముప్పు అని అన్నారు.దానిని పరిరక్షించేందుకు ఆర్ ఎస్ ఎస్ కృత నిశ్చయంతో పని చేస్తున్నదన్నారు.ప్రతి ఒక్కరూ సనాతన ధర్మం పరిరక్షణ కోసం కంకణ బద్దులు కావాలని అన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీగిరి పీఠం సదానంద స్వామి మాట్లాడుతు ధర్మాన్ని మనం రక్షిస్తే అది మనను రక్షిస్తుందని అన్నారు.సనాతనధర్మమే మనిసికి అంద అని దానిని కాపాడు కోవాలి అన్నారు.గ్రామంలో సంఘ్ కార్యకర్తలు నిర్వహించిన పాత సంచ్చాలంకు అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ లక్ష్మణ, తది తరులు పాల్గొన్నారు

## మండల ప్రజలక ఎంఎల్ఏ శుభాకాంక్షలు



**శ్రీరంగాపురం మేజర్‌న్యూస్:** ఆదివారం శ్రీరంగాపురం మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వం తరపున జరిగిన అభివృద్ధి పనులు తెలియజేస్తూ నూతన సంవత్సర మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రిటింగ్ కార్డు మరియు క్యాలెండర్ ప్రతి మండలానికి పంపించడం జరిగింది. భాగంగా కంబాలపురం, నెత్రదండ తాండ, వెంకటాపూర్ మరియు తాటిపాముల గ్రామాలలో ముఖ్యఅతిథిగా శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరంరాజశేఖర్ రెడ్డి గ్రామాలకు విచ్చేసి గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ లి%శ్రీ%కార్డు మరియు క్యాలెండర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల బిసి సెల్ ప్రెసిడెంట్ పలుస రాజ గౌడు, మండలఎస్సీ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్ టి నాయకులు ఆంగోత్ బలరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటయ్య యాదవ్, కంబాలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లిదడగుంట మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య యాదవ్,మాజీ ఉపసర్పంచ్ బోయ కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు ఈరపాగ భాస్కర్, నాయకులు ఒడ్డే వెంకటయ్య,మరియు వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండయ్య గారి వెంకటయ్య, మాజీ సర్పంచ్ కుమ్మరి నాగన్న,యువజన నాయకులు విజయకుమార్, ఈ చింతలయ్య, ఏ ఆంజనేయులు, మరియు తాటిపాముల గ్రామ నాయకులు అంకె వెంకటయ్య, మాజీ సర్పంచ్ గంధం బజారయ్య, నాయకులు గౌనీకాడి సుధాకర్ యాదవ్, తాండ నాయకులు గురు నాయక్, రవి నాయక్ పాల్గొనడం జరిగింది.

## నిడ్జింతలో ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టౌర్న మెంట్ ను ప్రారంభించిన నాయకులు



**మద్దూరు మేజర్‌న్యూస్:** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలో నిడ్జింత గ్రామంలో ఆదివారం వివిధ పార్టీ నాయకులు ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ 3 క్రికెట్ టౌ ర్న మెంట్ ను పార్టి నాయకులు ప్రారంభించారు వారు మాట్లాడుతూ యువతకు శారీరకంగా మానసికంగా క్రీడలు ఎంతో మేలు అన్నారు, టోర్నమెంట్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ ఈ మ్యాచ్ మూడు రోజులు కొనసాగుతుందని మొదటి బహుమతి 10,000 రూపాయలు రెండో బహుమతి 5,000 రూపాయలు ఇవ్వబడునన్నారు కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

### - జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆదివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి సమకూర్చిన హెల్మెట్లను ఎస్సై మాధవరెడ్డి తో కలిసి పోలీసులకు, పాత్రికేయులకు, వాహనదారులకు హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు, హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ వివేకానంద, బిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, కిరణ్ రెడ్డి, శివకుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీపీఎం నాయకుడు ఎల్క శ్రీనుకి ఘనంగా విడ్కోలు



**చారకొండ, మేజర్ న్యూస్:** మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు ఎల్క శ్రీను శనివారం ఆనారోగ్యంతో మృతి చెందాడు. వియం తెలుస కొన్న సీపీఎ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చింత ఆంజనేయులు, సీపీఎం జిల్లా నాయకుడు బండపల్లి బాలస్వామి, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జు బాయ్ పలువురు నాయకులు, కళాకారులు ఎల్క శ్రీను భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పేదల హక్కుల కోసం పోరాడి పోరటాలు చేసిన వ్యక్తి ఎల్క శ్రీను అని గుర్తు చేసుకొన్నారు. అనంతరం కళకారులు ఆట పాటలతో అంతిమ యాత్ర నిర్వహించి ఘనంగా విడ్కోలు పలికారు.

## ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బస్టాండ్లలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున కొత్త బస్టాండ్ లో ప్రయాణికులను, అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో అకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బస్సు ఎక్కేట ప్పుడు, దిగేటప్పుడు బ్యాగు లు, విలువైన బంగారు వస్తు వులు, సెల్ ఫోన్లు జాగ్రత్తగా చూసుకోవాలని ప్రయాణిం చేటప్పుడు కొత్త వ్యక్తులు ఏమైనా తినిబండారాలు ఇస్తే తీసుకోరాదని ఎస్ఐ తెలిపారు. అలాగే కాలనీలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వారి సమాచారం వెంటనే నారాయ ణపేట పోలీసులకు ఇవ్వా లని ఎస్ఐ గారు ప్రజలను కోరారు. ప్రజల అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ గారు కోరారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి : ఎస్పీ డీ.జానికి

**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రజలంతా సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ డీ. జానకి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివాదాలు, గొడవలకు పాల్పడకుండా అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. తోటి వారికి ఇబ్బంది కలిగించవద్దని మహిళలను గౌరవించాలని, సంప్రదాయ పండుగల ఏర్పాట్లలో యువత ఆదర్శంగా ఉండాలని సూచించారు. సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలిపి ఏమార్చి మహిళల మెడలోని అభరణాలు దొంగలించే అవకాశం ఉంటుందని ప్రకటనలో తెలిపారు.మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు వెంటనే సమాచారం ఇవ్వాలని, దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేసి ఇరుగు,పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విలువైన వస్తువులు అభరణాలు నగదు భద్రపరచుకోవాలని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసందానం చేసుకోవాలని తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

### - ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్



**పాలమూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగులుగా మూడు దశాబ్దాలుగా సేవ చేసి రిటైర్డ్ అయిన అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగస్తుల కు ప్రభుత్వా న్యాయం చేయాలని కాల్ మీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు నెరవేర్చాలని, వారికి రావాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రిటైర్డ్ ఉద్యోగుల విషయములో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రకటనలో కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన నిధులను ఏప్రిల్ తర్వాతనే చెల్లిస్తామని చెప్పడం సరికాదని తెలిపారు. తమకు రావలసిన బకాయిలు చెల్లించాలని కొరుతు చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు హై కోర్ట్ ను ఆశ్రయించి, అనుకూల ఉత్తర్వులు పొందారని గుర్తు చేశారు. రిటైర్డ్ బెనిఫిట్ అందక ఆర్థిక ఇబ్బందుల వల్ల ఒక రిటైర్డ్ పోలీస్ అధికారి ఆత్మ హత్య కు పాల్పడటం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్య తీవ్రతను గుర్తించి రిటైర్డ్ ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులుగా డా,, రఘువీర్ యాదవ్ నియామకం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** యాదవ విద్యావంతుల వేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా డా,, రఘువీర్ ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి తెలియజేశారు నేడు పట్టణంలోని సిటిజన్ క్లబ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా డా,, రఘువీర్ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాగులు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా లాలు యాదవ్ ,ఉపాధ్యక్షులుగా గోపాల్ యాదవ్, చెన్నకేశవ యాదవ్, కోశాధికారిగా చంద్రకాంత్ యాదవ్, ప్రచార కార్యదర్శి గా భాస్కర్ యాదవ్ లను నియమించారు కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకట్ రాములు యాదవ్,రఘువీర్ యాదవ్,గోపాల్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు

## దళిత సమాజ అభివృద్ధి కోసం పాటుపడిన మహానుభావుడు

### - బహుజన టీచర్స్ ఫెడరేషన్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్ :** బహుజన టీచర్స్ మహబూబ్నగర్ జిల్లా శాఖ పక్షాన మాజీ ఎంపీ మంద జగన్నాథంకు అశ్రునివాళి సమర్పిస్తున్నాం జగన్నాథం లేనిలోటు దళిత సమాజానికి పూడ్చరానిది తను దళిత బహుజనుల కొరకు అరుంధతి ఉద్యోగ బంధు సేవా మండలి స్థాపించి దళితుల కొరకు ఎంతో సేవ చేశారు ఎంపీగా ఉంటూ దళిత సమాజ అభివృద్ధి కొరకు పాటు పాడినారు వారికి వారి కుటుంబానికి బహుజన టీచర్స్ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కాడం బాల శంకర్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మేడం విజయకుమార్ ప్రగాఢ సానుభూతి శ్రద్ధాంజలి ఘటించారు.

## క్రీడలతో శారీక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం : డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** యువకులు క్రీడలు ఆడటం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని మరియు శారీరకపరంగా దృఢంగా ఉన్నప్పుడు పోలీసు, ఆర్మీ లాంటి ఉద్యోగాలు సాధించవచ్చు అని డీఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు. స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా అభంగాపూర్ గ్రామంలో గ్రామ యువకులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ శివ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని డిఎస్పి గారు, సిఐ కొద్దిసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేసి అందరినీ ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి స్వామి వివేకానంద అని సమాజాభివృద్ధి కోసం రామకృష్ణ మఠం స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యువత క్రీడలు ఆడడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని కావున యువకులు, విద్యార్థులు చిన్నత నం నుండే క్రీడలపై మక్కువ చూపాలని తెలిపారు. ఆటలో గెలుపోటములు సహజమని ఓడిపోయిన వారు బాధపడకుండా మళ్ళీ ప్రయత్నించి గెలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నరసింహులు, మాజీ సర్పంచ్ విక్రమ్ గారి వర్ష, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు బాగవంత్, లక్ష్మి కాంత్, రాములు, రమేష్, చెనప్ప, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్న సన్నిధిలో మాజీ ఎంపీపీ

### - స్వామివారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న మాజీ ఎంపీపీ నర్సింలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** కలియుగ దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని... మాజీ ఎంపీపీ అన్మగళ్ళ నర్సింహులు అన్నారు. ఆదివారం స్వామివారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నామని.. ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అన్మగళ్ళ నరసింహులు తెలిపారు. ఆయనతో పాటు రంగారెడ్డి గూడ రవిశేఖర్, రాజాపూర్ రాము తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలన్నారు

## ఆర్టిఏ మెంబర్‌గా ఎంఏ సలీం



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆర్టీఏ మెంబర్ జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం.ఎ.సలీం నియమితులయ్యారు. ఈ మేరకు ఈనెల 10వ తేదీన రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఎం.ఎ. సలీం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని మైసమ్మ దేవాలయ ఆవరణలో స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, యువత స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కర్యవహ బొమ్మనమోని ఆంజనేయులు, భృంగి వివేకానంద, రాఘవేందర్ గౌడ్, రవి గౌడ్, లక్ష్మి నరసింహ, రాములు, శ్రీకాంత్, సాయి, హర్షిత్ తదితరులు ఉన్నారు.

**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా అమ్రాబాద్ మండల కేంద్రంలో స్వామి వివేకానంద యూత్ మరియు ఏకల్ గ్రామోత్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను మడ్డి హరీష్ గౌడ్, నోముల పరమేశ్వర్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండలం స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు నోముల పరమేశ్వర్ గౌడ్, ఏకల్ గ్రామోత్తన్ మడ్డి హరీష్ గౌడ్ మాలే శంకరయ్య సెట్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాలింగం గౌడ్, సురేష్ గౌడ్, శ్రీనివాస్ శర్మ,ఒడుగుల శ్రీనివాసులు, నోముల శంకర్ గౌడ్,ఓడుగుల బాలీశ్వర్, నోముల యుగేందర్ గౌడ్, డీజే రాజు,అంజన్ గౌడ్, నోముల నితీష్ గౌడ్, చింటూ,అక్షిత్ గౌడ్, గోలి ఆంజనేయులు, ఉప్పల పరమేష్, ఉప్పల భాస్కర్ మరియు గ్రామ పెద్దలు యువకుడు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా స్వామి వివేకానంద ను స్మరిస్తూ గ్రామ పెద్దలు స్వామి వివేకానంద సూచించిన మార్గంలో యువత నడవాలని రాజకీయాల్లో మరియు విద్యా రంగంలో విజృంభించాలని మరియు గ్రామ అభివృద్ధిని ముందుండి నడిపించాలని యువతకు మార్గదర్శనం చేశారు.

### యువతకు ఆదర్శం వివేకానందుడు

### బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం

**లింగాల, మేజర్ న్యూస్:** స్వామి వివేకానందుడు యువతకు ఆదర్శమని ఆయన ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగి లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు. ఆదివారం వివేకానందుని జయంతి వేడుకలను జాతీయ యువజన దినోత్సవాన్ని అప్పాయిపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. స్వామి వివేకానంద విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుని అడుగుజాడలో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి మనిషిలో సేవా భావం దయా గుణం ఉండాలని సూచించారు. యువకులు మహానుభావుల చరిత్రలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకుని సన్మార్గంలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, అశోక్, తులసిరామ్, రూప్ల, జాహంగీర్,శంకోజీ, హుస్సేన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి యువతకు మార్గదర్శిగా నిలిచిన స్వామి వివేకానందుడి బాటలో ముందుకు సాగుతూ ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో రాణించాలని వాసవి క్లబ్ అధ్యక్షులు అర్థం సాయి కృష్ణ వనిత క్లబ్ అధ్యక్షురాలు అర్థం లలిత అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిని జాగృతం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన అనేక సందర్భాలలో మనిషి ఏ విధంగా రాణించాలో స్పష్టం చేశారని ప్రతి ఒక్కరూ బలహీనులుగా భావిస్తే ఓటమి చెందుతారని బలవంతునిగా భావిస్తే విజయం సాధించవచ్చు అని నిరూపించారని అన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను ఇతర దేశాలకు చాటడంతో పాటు భారతీయ స్త్రీల విశిష్టతను విశ్వమానవాళికి చాటారని అన్నారు మహిళలకు విద్య లేకపోవడం వల్ల వెనుకబడి పోతున్నారని గుర్తించి మహిళా విద్య కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు డివి నారాయణ కొత్త బాలాజీ హేమా రాణి బాదం శివకుమార్ క్లబ్ కార్యదర్శి గుంత లక్ష్మీ శేఖర్ కోశాధికారి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** భవిష్యత్ తరాలకు స్ఫూర్తి స్వామి వివేకానందుడు దేశానికి అందించిన ఆదర్శాలు అని వక్తలు, వివిధ పార్టీల నాయకులు క్లాస్మేట్ క్లబ్ సభ్యులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో యువకులు దేశ అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు మండల క్లాస్మేట్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలోస్వామి వివేకానంద యువజన బృందం సభ్యులు, క్లాస్మేట్ క్లబ్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగులు యువకులు పాల్గొన్నారు

























**పదర, మేజర్ న్యూస్,** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో ఆదివారం నాడు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు, వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్వామి వివేకానంద 162 వ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వివేకానంద యువజన సంఘం మండల అధ్యక్షులు ప్రశాంతచారి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా ప్రశాంత్ ఆచారి మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన యువతకు సూచించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామలింగయ్య యాదవ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ముత్యాలు, రవి, షరీఫ్, రాజు చిన్న చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** భవిష్యత్ తరాలకు స్ఫూర్తి స్వామి వివేకానందుడు దేశానికి అందించిన ఆదర్శాలు అని వక్తలు, వివిధ పార్టీల నాయకులు క్లాస్మేట్ క్లబ్ సభ్యులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో యువకులు దేశ అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు మండల క్లాస్మేట్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలోస్వామి వివేకానంద యువజన బృందం సభ్యులు, క్లాస్మేట్ క్లబ్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగులు యువకులు పాల్గొన్నారు

**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** భారతీయ యువతకు స్ఫూర్తి ప్రధాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్య మూర్తి స్వామివివేకానంద జయంతి వేడుకలను అడ్డాకుల మండలంలో ఆదివారం యువకులు ఘనంగా నిర్వహించారు. అడ్డాకుల మండల కేంద్రంలో వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన హిందూ ధర్మం కోసం చేసిన సేవలను కొనియాడారు.

**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఎర్రసత్యం చౌరస్తాలో జనవరి12వ తేదీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విగ్రహ దాత నవాబుపేట్ గ్రామ కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య,ముఖ్యఅతిథిగా డిసిసి మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి హాజరైనారు,స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ జయంతిని పురస్కరించుకొని పలువురు నాయకులు వ ా ట్ల ా డ ు త ూ , య ు వ త క ు స్ఫూర్తదాయకులు,మార్గదర్శకులు స్వామీ వివేకానంద అని, వివేకానందుని జీవితం తాను సూచించిన మార్గం ప్రతిదీ దేశం కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిరటి రామచంద్రయ్య,మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,మాజీ జెడ్పిటిసి ఇందిరా దేవి, నవాబుపేట్ గ్రామ మాజీ సర్పంచులు గోపాల్ గౌడ్,గాండ్ల శేఖరయ్య,మాజీ ఏఎంసి చైర్మన్ మండే లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి,తెలంగాణ మత్స్యశాఖ జనరల్ సెక్రెటరీ కోట్ల రాజేష్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్,కొల్లి నరసింహులు, దేవని ఆనంద్, శిర్ప సత్యం, మేదరి రవీందర్,వైభవ్ రఘు, డాక్టర్ శివాజీ, కొల్లూరు ఖాజా, రవీందర్ రెడ్డి, బంక వెంకటయ్య, ఎరుకలి రాము, బంక అంజన్ యాదవ్, అమరేష్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు నీలకంఠ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తిరుపతయ్య,మరికంటి నరసింహులు, సంతోష్ నాయక్, మంగేష్ నాయక్, బచ్చు రామకృష్ణ, గోపాల్ యాదవ్, భాస్కర్ నాయక్,శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వివిధ పార్టీల ముఖ్య నేతలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

**కోయిల్‌కొండా మెజర్‌న్యూస్:** మండలంలో ఉన్న తిరుమలరపల్లి గ్రామపంచాయతీ లోని మండల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పార్థసారథి మాట్లాడుతూ, సమాజంలో ఉన్న యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. స్వామి వివేకానంద అందించిన సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. అంతకుముందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, వేణు, పా రు పల్లి రఘు, బాబు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని మాధ్వార్ గ్రామంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ యువకుల ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని జయంతి వేడుకలు పూలమాల వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సుసంపన్నంగా విరజిల్లావలసిన మన దేశం బ్రిటిష్ వారి కబంధహస్తాల్లో నలిగిపోతున్న రోజులలో భారతీయులంతా చీకట్లో బ్రతుకుతున్న కాలంలో అలాంటి సమయంలో కుల, మత, జాతి, లింగ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరిని ఆదర్శంగా యువతకు రోల్ మోడల్ గా స్వామి వివేకానందుడు ఆదర్శంగా నిలిచాడని. స్వామి వివేకానందుడు బ్రతికింది కేవలం 39 సంవత్సరాలే కానీ మరొక వేయి సంవత్సరాలు గడిచిన కూడా చెరిగిపోని ముద్ర వేశారన్నారు. అలాంటి మహనీయుని గురించి ఆయన జీవితంలో ఎదుర్కొన్న కష్టాల గురించి భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచమంతా ఎలా చాటారో యువతకు మనము చెప్పాలని ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, బ్యాంకు నర్సిములు, పంచాయతీ సెక్రెటరీ తిమ్మప్ప, టీచర్ జగ్గం శివ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ లోని కోయిల్ కొండ మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి తదుపరి కోయిల్ కొండ మండల బీఆర్ఎస్ యువ నాయకులు సోహైల్ గారి నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న గౌరవ మాజీ శాసనసభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు,కార్యకర్తలు మరియు యువ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్ :** ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం లో భాగంగా పాలమూరు యూనివర్సిటీలో పీజీ కాలేజీ యందు ఆయన చిత్రపటానికి ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర కిరణ్ ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర కిరణ్ మాట్లాడుతూ, యువతకు స్ఫూర్తి, ఆధ్యాత్మిక జ్యోతి, భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద గొప్ప ఆదర్శమూర్తి అని, దేన్నైనా సాధించగలననే ఆత్మవిశ్వాసాన్ని ఒక వ్యక్తిలో కలిగించడం కన్నా మించిన సహాయం లేదని వివేకానంద అన్నారని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ ,మహనీయుల మార్గం అనుసరణీయమని అన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు ,అధ్యాపకులు డాక్టర్ బృందాదేవి ,సెక్షన్ ఆఫీసర్ జానకి రాములు ,సూర్య,సత్యం ,భరత్ , శ్రీకాంత్ , జగదీష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



























**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం సంకాపురం గ్రామం లో స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా అయిజ మండల సింగల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పాల్గొన్ని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప, గ్రామ ప్రజలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు మాల మల్లికార్జున ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఐజ క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సింగల్విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు మరియు మాజీ జెడ్పిటిసి సభ్యులు పుష్ప నరసింహ రెడ్డి ,కొట్టం కళాశాల ప్రిన్సిపల్ సిద్ధార్థ , ఆర్గనైజర్ నవదీప్ ఘనంగా జయంతి వేడుకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిల్ రాజ్, భీమన్న, ప్రశాంత్, రంజితు, చందు, .శివ, హరీష్, నవీన్, తిరుమల త క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు

**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు, అనంతరం కొత్తగా ఎన్నికైనటువంటి బిజెపి అలంపూర్ మండల అధ్యక్షులు గొంగోల్ల ఈశ్వర్, మరియు అలంపూర్ టౌన్ ప్రెసిడెంట్ శరత్ బాబు కలిసి కార్యకర్తలతో మిఠాయి పంచుకొని ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారు. ఇందులో ముఖ్యంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రోగ్రాం కో కన్వీనర్ జంగం నాగమల్లయ్య, అదేవిధంగా మాజీ మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మాజీ అలంపూర్ టౌన్ ప్రెసిడెంట్ నాగమద్దిలేటి, మధురవాణి, మద్దిలేటి, బంగారు లక్ష్మణ్,వినీత్. బూత్ అధ్యక్షులు రాజశేఖర్, దానా రెడ్డి, దాసరి నరసింహ,కార్తీక్,దేవేందర్ రెడ్డి, భాస్కర్, పాండు, సాయిబాబా సురేష్,రాఘవేంద్ర, అదేవిధంగా ఇతర నాయకులు పాల్గొన్నారు.

**చిన్నంబావి మేజర్ న్యూస్:** యువత దేశం కోసం పనిచేయాలని, దేశ రక్షణ కోసం అయినా లేదా సామాజిక స్ఫూర్తితో సమాజ సేవకైనా పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని చిన్నంబావి మండల ఎస్సై జగన్మోహన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భోగరాజు వెంకటేష్ ఆధ్వర్యంలో వివేకానంద 163 వ జయంతి వేడుకల సందర్భంగా స్థానిక ఎస్సై జగన్ మోహన్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతీయ తత్వాన్ని, సాంప్రదాయాలను, సాంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తినిస్తాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రజిని బాబు, ఉపాధ్యక్షులు పెరుమాల శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పూజారి నరసింహ యాదవ్, గ్రామ యువకులు సాయి శంకర్, బిచ్చన్న, బొల్లు శ్రీనివాస్, రాముడు, యుగంధర్, పెరుమాల వెంకటేష్, కిరణ్ కుమార్, బొల్లు కుర్మయ్య, కరాల రమేష్, శంకర్, కేశవులు, మధు గౌడ్, కొమ్ము రమేష్ యాదవ్, నక్క నరసింహ, పోగుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలో ఆదివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద యొక్క 162 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్వామి వివేకానందుడు జయంతి పురస్కరించుకొని అమరచింత పట్టణంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు, యువకులు కలిసి పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలోని శివాజీ నగర్ చత్రపతి శివాజీ చౌరస్తాలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా పురపాలక చైర్ పర్సన్ వి. మంగమ్మ, బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య లు విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో ఆట పోటీలను ప్రారంభించారు. అనంతరం మంగమ్మ, మంగ లావణ్య లు మాట్లాడుతూ స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువకులు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. వివేక నందుని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మనిషి జీవితంలో విజయం సాధించే వరకు విశ్రమించకుండా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ అధ్యక్షుడు మహంకాళి రాజేష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంత్రి సురేష్, మంగ అంజి, ఏబీవీపీ నాయకులు అఖిల్, వి. సాయి, తిరుమలేష్, ఉదయ్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** నవభారత నిర్మాత స్వామి వివేకానందుడు అని ఏవిపి నాయకులు కొనియాడారు ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అర్జున్ సాతర్ల పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు చంద్రశేఖర్ , వ్యవస్థ ప్రముఖ్ గోవింద్ గుప్తా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, ఓంమేష్, వినయ్, బాలకృష్ణ, బంటి, జ్ఞానేశ్వర్, పవన్, విష్ణు, గణేష్, చరణ్, గిరిధర్, మరియు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు,

**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామం లో ఆదివారం స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు.యువతకు మార్గదర్శి అని,దేశ యువత స్వామి వివేకనంద అడుగు జాడల్లో నడవాలని, ప్రతి ఒక్కరూ సమాజం, దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. యువకులు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో పాల్గొనాలని, భారత దేశ కీర్తిని ప్రపంచం నలుమూలల వ్యాపింప చేసిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో రవీందర్ రెడ్డి, సురేష్, నరేష్ రెడ్డి, అంజి, పరామప్ప, గోవింద్, ఉషప్ప, కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

**కోస్గి మేజర్ న్యూస్:** భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన స్వామి వివేకానంద162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో వివేకానంద చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పాలెం ప్రశాంత్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచం నలుమూలల వ్యాపింపజేసిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు.భారతీయ ఆధ్యాత్మిక విలువలను విశ్వ వ్యాప్తం చేసిన గొప్ప తత్వవేత్త అని అన్నారు.దేశ అభివృద్ధికి యువతే పునాదులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి బద్రీనాథ్,అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము, సీబీ వెంకటేష్,శ్రీకాంత్ గౌడ్, సంపల్లి శ్రీనివాస్, తాండ్ర నరేష్, బెజ్జు రమేష్, పాకాల లక్ష్మణ్, చంద్రవంచ అంజయ్య, భరద్వాజ్ తదితరులున్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని శ్రీనివాసులు,నల్లే నర్సప్ప,భీమ్ అన్నారు. ఆదివారం మండలంలోని కున్సి లో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని అఖిల పక్ష నాయకుల, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రతిష్టను, సంస్కృతి, సంప్రదాయాలను విశ్వవ్యాప్తి చేసిన చైతన్యమూర్తి వివేకానంద అని కొనియాడారు. యావత చేడు రుగ్మతలను విడనాడాలని,నేటీ యువతరం ఆయన చూపిన మార్గాలను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,నల్లె నర్సప్ప, సిద్దప్ప మాస్టర్, రాంచందర్ మాస్టర్, రుద్రప్ప సౌకరి,పిట్టల చంద్రశేఖర్, భీమ్,మహాదేవ్, నల్లె శ్రీనివాస్, బాలరాజ్, జెగ్గిలి హన్మంతు, నల్లె సైబన్న, పిట్టల ధర్మరాయ,జనార్దన్ గౌడ్, సుగురప్ప సౌకరి, మహాదేవప్ప, శరణగౌడ, కుర్వ రాజు,ఉప్పరి శరణప్ప, కట్ల మహాదేవ్,బుగ్గొజీ , గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో యువకులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి స్వామి వివేకానంద 163వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు విష్ణు ముదిరాజ్ గ్రామంలోని యువకులు జీ తిరుపతయ్య గౌడ్ తిరుమలేష్ గిరి ప్రణీత్ గౌడ్ మనీష్ తదితరులు పాల్గొన్నారు.

**మద్దూరు మేజర్ న్యూస్ :** స్వామి వివేకానందుని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి ఉమ్మడి మండల పరిధిలోని నిడ్జింత గ్రామ పెద్దలు అన్నారు.ఆదివారం వివేకానంద జయంతి సందర్భంగా గ్రామ వివేకానంద చౌరస్తాలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గ్రామ యువకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పరిస్థితిలో దేశం కోసం ప్రతి యువత వివేకానందుని అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద బోధనలు సదా ఆచరణీయం

### - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆవరణలో జిల్లా క్రీడల యువజన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల అలంకరించి అంజలి ఘటించారు. స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని, వివేకానందుని బోధనలు నేటి యువతకు ఆదర్శనీయమని ఆయన చూపిన మార్గంలో పయనించి, సమగ్ర అభివృద్ధికి సాంస్కృతిక అభివృద్ధికి, సమాజ అభివృద్ధికి పాల్పడాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. విలువైన సమయాన్ని నేటి యువత సద్వినియోగం చేసుకొని సన్మార్గంలో ప్రయాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకునే విధంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి సీతారాం నాయక్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల మధ్యలో నిల్వ ఉన్న మురుగునీరు

### - పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కళ్యాణ్ నగర్ ఫేస్ టు లో ఇండ్ల మధ్యలోనే మురుగునీరు నిల్వ ఉండడంతో ఈగల, దోమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మున్సిపల్ అధికారులు, వార్డ్ కౌన్సిలర్ పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు వాపోయారు. దోమ కాటుతో రోగాల బారిన పడుతున్నామన్నారు, ఇండ్ల టాక్సీలు వసూలు చేస్తున్న దానిపై ఉన్న శ్రద్ధ అభివృద్ధి చేయడం లేదని మండిపడ్డారు, కాలనీలో ఎన్నో ఏండ్లుగా సిసి రోడ్లు, డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులకు గాని పాలకుల గాని కనిపించడం లేదా అని ప్రశ్నించారు, కల్వకుర్తి అంతా అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులకు కళ్యాణ్ నగర్ లో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు, వేల రూపాయలు ప్రజా ధనాన్ని ఖర్చుపెట్టి హడావుడిగా పార్కు ఏర్పాటు చేశారని అది నిరుపయోగంగా మారిందన్నారు, కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే సిసి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు, లేనిపక్షంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని కాలనీవాసులు హెచ్చరించారు.

## అక్రమంగా ఉంచిన 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత : ఐజ ఎస్సై



**ఐజ మేజర్ న్యూస్ :** వెంకటాపురం స్టేజ్‌లోని ఒక షెడ్‌లో వెంకటాపూర్‌కు చెందిన 28 ఏళ్ల రాజగోపాల్ అనే వ్యక్తి నుండి 31 బస్తాలు 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నాము ఈ విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని అయిజ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భాస్కర్ తెలిపారు. ఈ విషయమై ఐజ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా సరే ప్రజల ప్రయోజనాల కొరకు అందిస్తున్న బియ్యంను అక్రమంగా తరలించినట్లయితే వారి పైన వివిధ రకాల శిక్షణ కింద కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా వారు పని చేసుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### - ఎమ్మెల్యే డాక్టర్ కె. రాజేష్ రెడ్డి - తెలకపల్లిలో ఏకలవ్య విగ్రహావిష్కరణ





**తెలకపల్లి మేజర్ న్యూస్:** ఆదివాసుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆదివాసుల ఎరుకల ఆరాధ్య దైవం ఏకలవ్య విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల, గిరిజనుల, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం ఎన్నో రకాల సంక్షేమాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఐక్యత భావంతో అభివృద్ధి చెందాలని సూచించారు. మండలానికి ఐదు నూతన సబ్ స్టేషన్లు మంజూరైనట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేని జిల్లా మండల ఎరుకల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు ఏకలవ్య విగ్ర వా దాత రిటైర్డ్ తాసిల్దార్ రాములు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, టౌన్ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ ఎంపిటిసిలు సి.శ్రీనివాస్ రెడ్డి, ఏ విజయలక్ష్మి, శివారెడ్డిఏం బాలగౌడ్, మాజీ సర్పంచులు, సూర్య బాలగౌడ్ నరేందర్ గౌడ్ మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చోటే మియా జిలాని రాజు కిరణ్ అనిల్ ఎల్ల స్వామి ఆదివాసిఎరుకల సంఘంరాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానందం రాష్ట్ర అధ్యక్షులు పి కృష్ణయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రవి కుమార రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం టుకే నరసింహ సలహాదారులు డి యాదగిరి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి మల్లేష్ తెలకపల్లి తేలకపల్లి ఎరుకల సంఘం మండల అధ్యక్షులు పటికి బాలస్వామిజిల్లా నాయకులు మండల నాయకులు, పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఆసుపత్రి అభివృద్ధి - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి ఆదివారం చేపట్టే శ్రమదానం కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆదివారం జరిగిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం చూసి అసహనం వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్ ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ముడా, మున్సిపాలిటీలో నుంచి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ గతంలో కాస్త శ్రద్ధ చూపించి ఉంటే ఇంత సమస్యలు జఠిలం అయ్యి ఉండేది కాదని ఆయన మండిపడ్డారు. కచ్చితంగా శానిటేషన్, డ్రైనేజ్, నిరుపయోగంగా ఉన్న పాత సామాగ్రి లను తొలగించడం వంటి కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆరు నెలల్లో ఆసుపత్రి ని మెరుగుపరిచి ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించే విధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేద ప్రజలకు ఎందరికో ఉపయోగపడే ఈ ఆసుపత్రి ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాం అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆసుపత్రి అభివృద్ధికి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రతి నెల 1వ తేదీ మరియు 15 వ తేదీన ఆసుపత్రి లో క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టి మున్సిపల్ చైర్మన్, ముడా చైర్మన్ ఇద్దరు పర్యవేక్షణ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించమని కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సిహెచ్ఓ రాము నాయక్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, నాయకులు రాములు యాదవ్, ఫయాస్, మోయిస్, లీడర్ రఘు, కౌన్సిలర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ మేజర్‌న్యూస్:** స్వామివివేకానంద జయంతి వేడుకలు ఘనంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే విజయుడు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం కళాశాల, పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి వాటిలో గెలిపొందిన విజేతలకు ఎమ్మెల్యే, దాతలు, రాజకీయ నాయకులు చేతుల మీదుగా "బహుమతులు అందజేశారు. స్వామి వివేకానంద విగ్రహం దగ్గర దాత సహకారంతో "అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వచ్ఛంద "రక్తదాన శిబిరంలో 80 మంది రక్తదానం చేశారు. దాతలు ,యూత్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాలు చేశామని వివేకానంద యూత్ అధ్యక్షులు బుజ్జి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు, వివేకనంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేద్దాం

### - మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేద్దామని మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తెలిపారు. జనవరి 12 వివేకానంద జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న వివేకానంద చౌరస్తాలో వివేకానంద విగ్రహానికి శ్రీరామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. భారతదేశానికి ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ కల్పనాబచ్చిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, భీమ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,హరి సింగ్,నారాయణ గౌడ్, టి .రాము, వెంకట్ నారాయణ, బి.శేఖర్ ,రవి, శ్రీనివాసులు, టీవీ ఖా జా, లక్ష్మీనారాయణ గౌడ్, నాగేష్, పులి నర్సింలు, నాజీ0 తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757